మృతదేహంతో రోజంతా నిరసన 2లో..

సాగర్‌లో పర్యాటకుల రద్దీ 11లో..

రూ.80లక్షలు.. బజారు పాలు..! 11లో..

ఈనాడు
నల్గొండ
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

పతాక కీర్తి


- బాపూజీ గ్రామ స్వరాజ్యానికి కృషి చేయాలి
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు
- స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథి నేతి విద్యాసాగర్ సందేశం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- పలు శాఖలకు చెందిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేత



ప్రసంగిస్తున్న శాసనమండలి ఉపాధ్యక్షుడు విద్యాసాగర్

ఈనాడు, నల్గొండ

రెండు శతాబ్దాల పాటు బానిసత్వంలో మగ్గిన భరతమాత విముక్తికి ఎందరో త్యాగధనులు కృషి సలిపారని శాసనమండలి ఉపఛైర్మన్ నేతి విద్యాసాగర్ పేర్కొన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సమష్టిగా ముందుకెళ్లాలని సూచించారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. నల్గొండ పట్టణంలోని పోలీసు కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని చదివి వినిపించారు.



మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

వ్యవసాయంలో అగ్రగామి

దేశ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ రంగం కీలకం. 2017 - 18 ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే 15 వేల క్వింటాళ్ల విత్తనాలు రైతులకు మంజూరు చేసి 8 వేల క్వింటాళ్లు పంపిణీ చేశాం. రైతు రుణమాఫీలో భాగంగా జిల్లాలోని 2.62 లక్షల మంది రైతులకు నాలుగో విడుత రుణమాఫీ డబ్బులను జమచేశాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.850 కోట్లు వివిధ బ్యాంకుల ద్వారా పంట రుణాలుగా పంపిణీ చేశాం. ఉద్యాన శాఖలో డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం రాయితీపై అందిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన పథకం కింద రైతులకు రూ.24 కోట్లు ప్రభుత్వం రాయితీ కల్పించడానికి నిర్ణయించింది. దీనికి సంబంధించి రైతుల ఎంపిక జరుగుతోంది. పశు సంవర్ధక శాఖలో ఇప్పటివరకు జిల్లాకు సంబంధించి 2,900 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశాం. ఇందుకు

(మిగతా 7లో)



నల్గొండ: పోలీస్ కవాతు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండా ఎగురవేస్తున్న శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్. చిత్రంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి తదితరులు





వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మరిన్ని వార్తలు: 3, 8, 9, 16ల్లో..

సమ్మె ఒకరిది.. సొమ్మొకరిది



- కాసుల వర్షం కురిపిస్తున్న కొత్త నియంత్రికలు
- ఒక్కోదానికి రూ.10 వేల నుంచి రూ.15 వేలు వసూలు
- సమ్మెను సొమ్ము చేసుకుంటున్న అధికారులు
- రైతుల నుంచి వసూలు చేసింది రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల పైమాటే

కథనం 7లో...

మృతదేహంతో రోజంతా నిరసన



బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

రాజపేట, న్యూస్‌టుడే: మండలంలోని నెమిలలో విద్యుదాఘాతానికి గురై మరణించిన ఇంజ రాములు (25) కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు రోజంతా సంఘటన స్థలంవద్ద మృతదేహంతో నిరసన తెలిపారు. సోమవారం రాత్రి నెమిలలో మోతె భద్రయ్య ఇంటి నిర్మాణం చేపడుతున్న క్రమంలో పైనున్న విద్యుత్తు తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడు మండలంలోని చల్లూరు వాసి. దీంతో చల్లూరు గ్రామస్థులు, మృతుని బంధువులు రాములు మృతికి కారకులను శిక్షించాలని, కుటుంబానికి న్యాయం చేయాలని నిరసన తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వరకు వీరి నిరసన కొనసాగింది. సంఘటన విషయమై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మృతదేహం వద్ద మరోవైపు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం కూడలిలో కొద్దిసేపు రాస్తారోకో చేశారు. స్పందించిన తహసీల్దారు చెన్నోజు రామమూర్తి, ఎస్సై బీసన్న, విద్యుత్తు ఏఈ మణికంఠ, ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచులు బడె ఎల్లయ్య, బూడిద కవిత, ఎంపీటీసీ సభ్యురాలు బడె ఇందిరలు సంఘటనకు చేరుకుని బాధితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్న భద్రయ్య, రాములును పనికి తీసుకువచ్చిన మేస్త్రీని తమకు అప్పగించాలని పట్టుబట్టారు. పరిస్థితి ఉద్రిక్తతకు దారితీస్తున్న దరిమిలా అధికారులు జోక్యం చేసుకుని బాధ్యులుగా భావిస్తున్న వ్యక్తుల ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్తు శాఖ పరంగా మృతుని కుటుంబానికి రూ.4 లక్షలు పరిహారం అందించేందుకు కృషిచేస్తామని ఏఈ మణికంఠ హామీ ఇచ్చారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీ ఢీకొని యువకుడి దుర్మరణం



ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన క్రాంతి

లక్కారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయ రహదారి-65పై చౌటుప్పల్ మండలం లక్కారం వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. చౌటుప్పల్‌కు చెందిన బత్తుల క్రాంతి(23) పల్సర్ ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వైపు వెళ్తూ అదుపు తప్పి హైవే పక్కనే ఆగివున్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో క్రాంతి తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నవీన్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై చిల్లా సాయిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇనుపాముల గ్రామశివారులో ముగ్గురికి తీవ్రగాయాలు

ఇనుపాముల(కేతేపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని ఇనుపాముల గ్రామశివారులో జాతీయ రహదారిపై బైపాస్ జంక్షన్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం... నకిరేకల్ పట్టణం నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటో బైపాస్ జంక్షన్ సమీపంలో వ్యతిరేక మార్గంలో ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బొజ్జ సైదమ్మ, మాచర్ల సైదమ్మలతోపాటు పల్సర్ వాహనంపై ప్రయాణిస్తున్న నర్సింహులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స జరిపిన అనంతరం మెరుగైన వైద్యంకోసం నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు.

రాయగిరి వద్ద మహిళ మృతి

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాయగిరి వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందారు. గ్రామీణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. గంగసానిపల్లికి చెందిన రెడ్డబోయిన హేమలత (26) పట్టణంలోని బ్యాంగిల్ స్టోర్‌లో పని చేస్తున్నారు. చీకటిపడడంతో యజమాని రమేష్ గ్రామంలో దింపి వచ్చేందుకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్తున్నారు. పాత సంకల్ప్ హోటల్ వద్ద వాహనం అదుపుతప్పి కిందపడడంతో హేమలత తలకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో సికిందరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

అశ్రునయనాల మధ్య కొండల్‌రెడ్డి అంత్యక్రియలు

హాజరైన ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





మృతదేహం చూసేందుకు వచ్చిన గ్రామస్థులు, ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి

ఔరవాణి (నార్కట్‌పల్లి గ్రామీణం), న్యూస్‌టడే: చేతికందివచ్చిన..... ఒక్కగానొక్క కొడుకు.... కుటుంబం సాఫీగా సాగుతుంది అనుకున్న సమయంలో హిమాచల్‌ప్రదేశ్‌లో కొండ చరియలు నిండు ప్రాణాన్ని తీశాయి. స్థానికులు, గ్రామస్థులు తెలిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన దుబ్బాక కొండల్ రెడ్డి(45) బ్రతుకుదెరువు కోసం ఉద్యోగ రీత్యా హిమచల్‌ప్రదేశ్‌కు గత కొద్ది నెలల క్రితం వెళ్లాడు. అక్కడ ఓ సంస్థలో మేనేజర్‌గా పని చేస్తున్నారు. పనుల నిమిత్తం వెళ్తున్న దుబ్బాక కొండల్ రెడ్డి పై ఈ నెల 12న హిమచల్ ప్రదేశ్‌లో కొండ చరియలు విరిగిపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి దేహాన్ని హిమచల్‌ప్రదేశ్ రాష్ట్ర సహకారంతో స్వగ్రామం ఔరవాణికి తీసుకొచ్చి మంగళవారం అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సర్పంచి ఊకొండి సత్యనారయణ తదితరులు సందర్శించి మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు.



మృతుడు దుబ్బాక కొండల్‌రెడ్డి (పాతచిత్రం)

చికిత్స పొందుతూ యువకుని మృతి

రాజపేట, న్యూస్‌టుడే: ఆర్థిక సమస్యలకు మనస్తాపం చెందిన వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని పారుపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచమల్ల కరుణాకర్ (30)కు ఇటీవల ఆర్థిక సమస్యలు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపం చెందిన ఈయన ఈనెల 13న పురుగుల మందు తాగారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుని భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బీసన్న తెలిపారు.

కేసు నమోదు

బొమ్మలరామారం, న్యూస్‌టుడే: మండలంలోని ఖాజీపేట గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న బాసరం బాలకృష్ణ ఇంటిపై మంగళవారం దాడిచేసి 50 బీరు బాటిళ్లు, 56 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని బాలకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశం తెలిపారు.

జావలిన్‌త్రోలో జాతీయస్థాయికి సైదులు ఎంపిక

తాళ్లసింగారం (నూతనకల్), న్యూస్‌టుడే: తాళ్లసింగారం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ సైదులు జావలిన్‌త్రోలో జాతీయస్థాయికి ఎంపికైయ్యారు. ఈనెల 12, 13న హైదరాబాద్ గచ్చిబౌలిలో తెలంగాణ అథ్లెటిక్ అసోషియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలో జావలింగ్‌త్రోలో మొదటిస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ అందుకున్నారు. కేరళలో జరుగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్‌లో పాల్గొననున్నారు. సైదులును మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామపెద్దలు, పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు సన్మానించారు.

కోటమర్తి సర్పంచి చెక్‌పవర్ రద్దు

అడ్డగూడూరు, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన అభియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని కోటమర్తి గ్రామసర్పంచి సురుగుల జెన్నయ్య చెక్‌పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వెంకట్రావ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు గ్రామానికి చెందిన యువసమాజ్ నిర్మాణసంస్థ అడ్డగూడూరు మండల కన్వీనర్ శీలకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేంత వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, విస్తరణాధికారి ఇరువురి సంతకాలతో కోటమర్తి గ్రామపంచాయతీ నిధులు డ్రా చేయుటకు అధికారం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు పేర్కొన్నారు.

నిలకడగా వైద్యురాలు ఝాన్సీలక్ష్మీ ఆరోగ్య పరిస్థితి

అత్తా, భర్త మృతదేహాలు కొత్తగూడెంకు తరలింపు

కట్టంగూరు, న్యూస్‌టుడే: శుభకార్యానికి వెళ్తూ నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం స్టేజీ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైద్యురాలు ఝాన్సీలక్ష్మీకి హైదరాబాద్ కామినేని ఆసుపత్రిలో వెంటిలేటర్ ద్వారా చికిత్స అందిస్తున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వారి కుటుంబ సన్నిహితుడు మంగళవారం తెలిపారు. ఝాన్సీలక్ష్మీ భర్త, తల్లి విజయ్‌కుమార్, సావిత్రిభాయి మృతదేహాలను సోమవారం రాత్రి కొత్తగూడెంలోని హర్ష మెటర్నిటీ, జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆస్ట్రేలియాలో ఉన్న విజయ్‌కుమార్ సోదరి రాగానే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కాలు విరిగిన శోభను నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రి నుంచి సోమవారం రాత్రి కొత్తగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సీఐ విశ్వప్రసాద్ తెలిపారు. ప్రమాదానికి గురైన కారు, ట్యాంకర్‌ను స్టేషన్‌కు తరలించారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

చౌడవరం (గ్రామీణ గుంటూరు), న్యూస్‌టుడే: నగర శివారులోని చౌడవరం సీఆర్‌కాలనీ మూడో లైనుకు చెందిన గడకుంట్ల అన్నపూర్ణ(25) విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన హుస్సేన్ కుటుంబ సభ్యులు నాలుగేళ్ల క్రితం గుంటూరు ప్రాంతానికి వలసవచ్చి, బేల్దారీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తోంది. ఉదయం అన్నపూర్త ఇంటి వద్ద దుస్తులు ఉతికి, ఇనుప తీగపై ఆరేయడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 సిబ్బంది అక్కడికి చేరుకొని, ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స ఫలించక మృతి చెందింది. కాగా అన్నపూర్ణ పుట్టుకతోనే మూగ, చెవుడుతో బాధపడుతున్నారు. భార్యను రక్షించడానికి ప్రయత్నించిన భర్త హుస్సేన్ చేతికి గాయమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బసవయ్య తెలిపారు.

ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు

జిల్లాస్థాయిలో ఉత్తమ అధికారులు, ఉద్యోగులుగా ఎంపికైన వారికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్గొండలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యా సాగర్, జడ్పీ ఛైర్మన్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు ప్రశంస పత్రాలు అందజేశారు. - ఈనాడు, నల్గొండ


ప్రశంస పత్రం అందుకుంటున్న నాగార్జున, డీపీఆర్‌వో


సుదర్శన్‌రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి


భీమ్యానాయక్, డీఆర్వో


అంజయ్య, పీడీ, డీఆర్‌డీఏ


కిషన్‌రావు, ఆర్డీవో, మిర్యాలగూడ


పుష్పలత, జిల్లా స్త్రీశిశు సంక్షేమ అధికారిణి


జయప్రద, ఎంపీవో, మిర్యాలగూడ


వెంకటాచారి, ఆర్డీవో, నల్గొండ | లింగ్యానాయక్, ఆర్డీవో, దేవరకొండ | గోపాల్‌రావు, ఎస్‌డీసీ, ఎస్‌ఎల్‌బీసీ యూనిట్-I | నర్సింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి | రమేష్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి | చంద్రమోహన్, డీఈవో | పాపారావు, ఆర్‌డబ్ల్యూఎస్, జిల్లా ఇన్‌ఛార్జి | నరోత్తమ్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి | దయాకర్‌రెడ్డి, ఈఈ, పంచాయతీరాజ్ శాఖ


నర్సింగ్‌రావు, డీసీహెచ్‌ఎస్ సూపరింటెండెంట్ | యజ్ఞ నారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి | వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి | లక్ష్మణాచారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి | మోతిలాల్, ఏవో, కలెక్టరేట్ | చంద్రవదన, సూపరింటెండెంట్, ఇ-సెక్షన్ | కృష్ణమూర్తి, సూపరింటెండెంట్, సి.బ్రాంచ్ కలెక్టరేట్ | వెంకటేశ్వరమూర్తి, తహసీల్దారు, తిప్పర్తి | కృష్ణారెడ్డి, తహసీల్దారు, మిర్యాలగూడ


విజయలక్ష్మి, ఎంపీడీవో, దేవరకొండ | వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో, మిర్యాలగూడ | సురేష్, ఎంపీడీవో, నార్కట్‌పల్లి | శ్రీనివాస్, సీఐ, నల్గొండ వన్‌టౌన్ | గోపాలకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ | ప్రసాద్, ఎస్‌ఐ, నల్గొండ టూటౌన్ | శ్రీకాంత్, ఎస్‌ఐ, మునుగోడు రూరల్ | రామ్మూర్తి, సీసీఎస్ నల్గొండ | శీనయ్య, ట్రాఫిక్ ఎస్‌ఐ నల్గొండ


శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఐ, డీటీసీ | శేఖర్, ఆర్‌ఎస్‌ఐ | భూపాల్‌రెడ్డి, ఏఆర్‌ఎస్‌ఐ | దామోదర్, ఏఆర్‌ఎస్‌ఐ | అశోక్, ఏఆర్‌ఎస్‌ఐ | అశోక్‌రెడ్డి, ఏఎస్‌ఐ, నల్గొండ టూటౌన్ | సత్యనారాయణ, ఆర్‌ఐ, పౌరసరఫరాలు | ప్రకాష్‌రెడ్డి, సర్పంచి, దోనకల్ | శంకర్, సర్పంచి, గుండ్లపల్లి


అశోక్, ఎస్‌వో, సీపీవో | నాగమణి, ఏడీఏ, మునుగోడు | శాంతినిర్మల, ఏడీఏ, ఆత్మ, మిర్యాలగూడ | అనంతరెడ్డి, ఉద్యానఅధికారి, నల్గొండ | పిచ్చయ్య, సూపరింటెండెంట్, విద్యాశాఖ | చెన్నారెడ్డి, ఎంఈవో, గుండ్లపల్లి | రాములు, ఈఈ, నల్గొండ మున్సిపాలిటీ | శివాజీ, మెప్మా మిషన్ కోఆర్డినేటర్ | ఓంప్రకాష్, జిల్లా మలేరియా అధికారి


వెంకన్న, మెడికల్ ఆఫీసర్, శాలిగౌరారం | రమేష్‌కుమార్, సివిల్ సర్జన్, మిర్యాలగూడ ఆసుపత్రి | శ్రీకాంత్‌రెడ్డి, సీఏఎస్, జిల్లా ఆసుపత్రి, నల్గొండ | ఏఖాన్, మెడికల్ ఆఫీసర్, ఆయుష్ | లావణ్య, ఈఈ, పబ్లిక్ హెల్త్ డివిజన్ | ఖాజామొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్, పౌరసంబంధాల శాఖ | బాబూరావు, ఫొటోగ్రాఫర్, పౌరసంబంధాల శాఖ | శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్, ఎస్సీ కార్పొరేషన్ | స్వేచ్ఛాభారతి, ఈసీ మేనేజర్, మిర్యాలగూడ


రమాదేవి, సీనియర్ ఇన్‌స్పెక్టర్, కోఆపరేటివ్ | యాదగిరిరావు, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, నల్గొండ | శ్యాంసుందర్‌రెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, నల్గొండ | పార్థసారథిరెడ్డి, ఆర్‌ఐ, 12వ బెటాలియన్ | వెంకట్‌రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, నల్గొండ | సయ్యద్ సాజుదుద్దీన్ హష్మీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, నల్గొండ | సంజీవరెడ్డి, ఎక్సైజ్ ఎస్‌ఐ, మిర్యాలగూడ | ప్రవీణ్‌కుమార్, ఏడీఈ, కమర్షియల్, టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ | శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ, ఎస్‌ఎల్‌బీసీ

మరిన్ని చిత్రాలు..16లో

మునుగోడు

17 నుంచి మీజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమం

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: తట్టు, పొంగు, మసూచి లాంటి అంటు వ్యాధుల బారి నుంచి పిల్లలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మీజిల్స్, రూబెల్లా టీకాలను పిల్లలకు ఈ నెల 17 నుంచి వేయనున్నట్లు వైద్యాధికారి మోహనయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీకాల వల్ల పిల్లలకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, కస్తూర్బా బాలికల పాఠశాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలకు ఈ టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పాపారావు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి దాతల వితరణ

నాంపల్లి మండలం మేళ్లవాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దాతలు బొమ్మలు, బ్యాగులు, పలకలు, బాటిళ్లు, ఫ్యాన్ బహూకరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి, సూపర్‌వైజర్ పద్మ, సర్పంచి వేముల మల్లేష్, దాతలు బత్తుల యాదయ్య, సీతారాములు, నేరడుగొమ్ము వెంకటయ్య, బి.శేఖర్, పల్స సైదులు, పి.నర్సింహ్మారావు, చందు, శ్రీధర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లో లైట్ మోటారు వెహికిల్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బొల్లేపల్లి వెంకటేశ్‌గౌడ్, అధ్యక్షుడిగా తూర్పాటి శంకర్, ఉపాధ్యక్షులుగా కట్కూరి కిరణ్, సయ్యద్ నిస్సార్, కటికం అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా సందగళ్ల శ్రీశైలం, కోశాధికారిగా బి.యాదయ్య, సలహాదారులుగా ముత్యాలు, గందసిరి సత్యంలను ఎన్నుకున్నారు.

మేరు సంఘం సమావేశం ... చౌటుప్పల్ మేరు సంఘం సభ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షుడు గంగాపురం శ్రీనివాస్, కార్యదర్శి కొక్కు శ్రీనివాస్‌లను సన్మానించారు. మేరు కులస్థులను ప్రభుత్వం గుర్తించాలని, సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సమావేశంలో సంఘం నాయకులు ఆదిమూలం శంకర్, గంగాపురం చంద్రయ్య, దశరథ, ఆదిమూలం నందీశ్వర్, సోమేశ్, తెంబరేణి రవీందర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశివభక్త మార్కండేయ కమిటీ సమావేశం... చౌటుప్పల్‌లో శ్రీశివభక్త మార్కండేయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తల సమక్షంలో నూతనంగా ఎన్నికైన కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన గోశిక స్వామి, వారి కార్యవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి, కార్యదర్శి గడ్డం యాదగిరి, ధర్మకర్తలు బడుగు లక్ష్మయ్య, బడుగు బలరాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రుణంతో కూరగాయల సాగు

ఉపాధి పొందుతున్న మహిళా సంఘాలు



పత్తిసాగులో గిరిజన మహిళ

మర్రిగూడ, న్యూస్‌టుడే: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కల్పిస్తుంది. మహిళా సంఘాలు బ్యాంకులు అందిస్తున్న రుణ సౌకర్యం పొందుతూ సకాలంలో అప్పులు తీర్చుతూ అభివృద్ధిలో ముందుంటున్నారు మర్రిగూడ మండలం అజిలాపురం గిరిజనతండా మహిళలు. ఈ తండాలోని హరి పొదుపు సంఘంలో పదిమంది మహిళలు సభ్యులుగా ఉండి నెలనెలా బ్యాంకులో పొదుపు చేసుకుంటున్నారు. బ్యాంకువారు ఇటీవల వారికి రూ.5లక్షలు రుణ సౌకర్యం మంజూరు చేశారు. ఈ రుణం తీసుకున్న మహిళలు ఒక్కొక్కరు తమ వాటాగా రూ.50వేలు తీసుకున్నారు. తీసుకున్న రుణాన్ని వృథా చేయకుండా, కుటుంబ అవసరాలకు ఖర్చు చేయకుండా వ్యవసాయ పనులకు పెట్టుబడిగా పెట్టుకున్నారు. తమకు వచ్చిన ఈ రుణంతో తండాకు చెందిన వల్లి తమకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో కూరగాయలను

సాగుచేసుకుంటుంది. ఆకుకూరలతోపాటు, బీర, దోస, దొండ సొర, చిక్కుడు వంటి పంటలను సాగుచేస్తుంది. ఈ కూరగాయలను మాల్, యాచారం, ఇబ్రహీంపట్నం మార్కెట్లకు తరలించి ఉపాధి పొందుతున్నారు. ఒక్కరోజు ముందు కూరగాలను తెంపి సిద్ధంగా ఉంచుకొని ఉదయం నాలుగు గంటలకు ఆయా మార్కెట్లకు కూరగాయలను తీసుకువెళ్లి విక్రయించుకుంటున్నారు. వీరి అవసరాలకు అనుగుణంగా ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన బస్సులు కూడా అందుబాటులో ఉంటున్నాయి. కూరగాయల అమ్మకంతో రోజువారి వచ్చిన ఆదాయంలో కొంత పొదుపు చేస్తూ బ్యాంకులో నెలసరి శిస్తు చెల్లిస్తుంది. మరికొందరు వ్యవసాయ పనులలో పెట్టుబడులు పెడుతున్నారు. పత్తిసాగులో కలుపుతీతకు, కూలీలకు రోజువారి డబ్బులు ఇస్తూ, పనులు చేయించుకుంటూ పంటను సాగుచేసుకుంటున్నారు. సకాలంలో అప్పులు తీర్చి తిరిగి కొత్తగా మళ్లీ రుణాలు తీసుకుంటూ తమ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు గిరిజన మహిళలు.

> **రుణాలు సకాలంలో చెల్లించి కొత్తగా తీసుకుంటున్నాం**
>
> **–వల్లి, మహిళా రైతు, అజిలాపురంతండా**
>
> మహిళా పొదుపు సంఘం సభ్యులుగా ఉంటూ, బ్యాంకులో పొదుపుచేస్తూ బ్యాంకు నుంచి రుణం తీసుకుంటున్నాం. ఆ డబ్బులను వృథా చేయకుండా కూరగాయల పంటలను సాగుచేస్తూ ఉపాధి పొందుతున్నా. నెలనెలా వాయిదాలు చెల్లించి కొత్తగా రుణం తీసుకుంటున్నాం. వ్యవసాయమే జీవనాధారం కావడంతో వ్యవసాయంలో పెట్టుబడులు పెడుతున్నాం.



కూరగాయలు సాగు చేస్తున్న దృశ్యం

నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

మర్రిగూడ, న్యూస్‌టుడే: ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు తాము సైతం అంటూ నల్గొండకు చెందిన సంజీవని మెడికేర్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం స్థానిక నాగార్జున ఆశ్రమంలోని అనాథ విద్యార్థులకు నీటిశుద్ధి కేంద్రాన్ని పంపిణీ చేశారు. ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి రూ.40వేల విలువ కలిగిన నీటిశుద్ధి కేంద్రాన్ని సొసైటీ వారు ఉచితంగా ఏర్పాటు చేశారు. అలాగే విద్యార్థులు రక్షిత నీటిని పాఠశాలకు తీసుకెళ్లేందుకు బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షుడు చిలుకూరి పరమాత్మ మాట్లాడుతూ ఫ్లోరిన్ పీడిత ప్రాంతాలకు తమ సంస్థ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి పరమాత్మ, కార్యదర్శి శ్రవణ్‌కుమార్, కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా డ్రగ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నాగార్జున అనాథ ఆశ్రమంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చిలుకూరి పరమాత్మ

దాతల కృషి అభినందనీయం

వాయిళ్లపల్లి(సంస్థాన్ నారాయణపురం), న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని జడ్పీటీసీ బోళ్ల శివశంకర్, ఎంపీపీ వాంకుడోతు బుజ్జినాయక్ తెలిపారు. మండలంలోని వాయిళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన దొంతగొని వెంకటేశం- లత దంపతులు రూ. 1 లక్ష వ్యయంతో సరస్వతీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జడ్పీటీసీ, ఎంపీపీ చేతుల మీదుగా సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అదేవిధంగా మాజీ సర్పంచి వంగూరి సత్తయ్య విద్యార్థులకు బాల్ బ్యాట్మింటన్ ప్యాడ్లు బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి బచ్చనగోని దేవేందర్, ప్రధానోపాధ్యాయురాలు సూరపల్లి పారిజాత, ఎంపీటీసీ సభ్యురాలు ఆత్కూరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



వాయిళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు శివ

గట్టుప్పలలో కొనసాగుతున్న దీక్షలు

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే: గట్టుప్పలను మండలంగా చేయాలని కోరుతూ గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం 309వ రోజుకు చేరాయి.



గట్టుప్పలలో నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు, మండల సాధన కమిటీ నాయకులు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచి నామని జగన్నాథం, మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం, బాల్‌రెడ్డి, మల్లేష్, బొల్లేపల్లి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ప్రొజెక్టర్ బహూకరణ

చామలపల్లి(చండూరు), న్యూస్‌టుడే: చామలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి వెలుదొండ కొండల్‌రెడ్డి డిజిటల్ తరగతులకు సంబంధించిన కంప్యూటర్, ప్రొజెక్టర్‌ను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ నెర్లకంటి యాదయ్య, సర్పంచి పగిళ్ల కల్పన, ఎంపీటీసీ సభ్యుడు నెర్లకంటి రవికుమార్, యువజన సంఘం అధ్యక్షుడు కాటం శ్రీను, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌ను బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి కోరారు. స్థానిక రాజీవ్ భవన్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ చేసిన పోరాటం ఎంతో గొప్పదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనన్నారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ కమిటీ ఎన్నికను నిర్వహించారు. అధ్యక్షుడిగా పల్చం సత్యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. రాజీవ్ స్మారక ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ రావుల మాధవరెడ్డి జన్మదిన సందర్భంగా కేక్‌కోశారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించారు. నాయకులు గుండు మల్లయ్య, తిరుపతి రవీందర్, పాశం సంజయ్‌బాబు, ఉబ్బు వెంకటయ్య, చిక్క నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి

రేపు మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల, న్యూస్‌టుడే: చిట్యాల మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 17న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.కాంతమ్మ మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు ఎంపీపీ బట్టు అరుణ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, గౌరవ సభ్యులు, సర్పంచులు, మండల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

చౌటుప్పల్‌గ్రామీణం: టమాట 50, వంకాయ 40, దొండ 30, ఆలుగడ్డ 20, దోస 25, బెండ 40, గోకర 30, బీర 30, కాకర 40, సొర 10, క్యారెట్ 80, క్యాబేజీ 30, పచ్చిమిర్చి 60, చామగడ్డ 40, కీర 30, చిక్కుడు 40, పొట్లకాయ 30.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి: జయ జానకి నాయక
శ్రీనివాస: ఫిదా

మునుగోడు

అనాథాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లోని అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ ఎల్బీనగర్‌లో శ్రీబాలాజీ ట్రేడర్స్ నిర్వహిస్తున్న దంతూరు గ్రామానికి చెందిన ఆర్.యాదిరెడ్డి, డి.కొండల్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వారు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



మునుగోడు మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మేడి నాగలక్ష్మి



చౌటుప్పల్ గురుకులంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



మునుగోడు తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవవందనం చేస్తున్న తహసీల్దారు ప్రమీల, ప్రజాప్రతినిధులు



మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

మునుగోడు, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు ప్రభుత్వ పాఠశాలలో సంబరాలు అంబర్నాంటాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేడి నాగలక్ష్మి, తహసీల్దారు కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దారు ప్రమీల కోర్టును ధరించి జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాములు, అంబేడ్కర్ యువజన సంఘం వద్ద అధ్యక్షుడు ముచ్చపోతుల శ్రీనివాస్, గ్రంథాలయం వద్ద జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహ, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచి పందుల నర్సింహులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు మునుగోడు ఎంపీటీసీ-2 పందుల భాస్కర్ సొంత ఖర్చులతో బహుమతులు ప్రదానం చేశారు. పలివెల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనగంటి కృష్ణ విద్యార్థులు బహుమతులు అందజేశారు. వెల్మకన్నె గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నల్గొండ హీరో మోటార్స్ మేనేజర్ గట్టు వెంకన్న ఉచితంగా ప్లేట్లను పంపిణీ చేశారు. పీఏసీఎస్ ఛైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, ఎంపీడీవో సీతాకుమారి, ఏవో పద్మ, ఎంపీటీసీ మిర్యాల రామేశ్వరీ, జిట్టగోని యాదగిరి, బొడ్డు నర్సింహగౌడ్, ఎండీ అన్వర్, ఉపసర్పంచి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, తెరాస జిల్లా నాయకులు గుర్రం సత్యం, బొడ్డు నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు, న్యూస్‌టుడే: స్వాంతంత్య్ర దినోత్సవ వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చండూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ తోకల వెంకన్న, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు వెంకట్‌రెడ్డి, భాజపా కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు రావిరాల శ్రీను, స్వర్ణకారుల సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షుడు చేపూరి రాము, చేనేత సహకార సంఘం వద్ద అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు, పోలీసు స్టేషన్ వద్ద సీఐ రమేష్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ డా.రమేష్, పీహెచ్‌సీ వద్ద డా.కల్యాణ చక్రవర్తి, చండూరు గ్రామ పంచాయతీ వద్ద సర్పంచి కలిమికొండ పారిజాత, ఆయా గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు.

చౌటుప్పల్, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం చౌటుప్పల్‌లో ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. వివిధ పోటీలు, నృత్య ప్రదర్శనలు జరిగాయి. రాజస్వ మండల అధికారి కార్యాలయంపై ఆర్డీవో ఎస్. సూరజ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ షేక్ అహ్మద్, మండల పరిషత్ ఎదుట ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచి బొంగు లావణ్య, మార్కెట్ కార్యాలయంపై కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట వ్యవసాయ అధికారి అనురాధ, సామాజిక ఆస్పత్రి ఎదుట సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి, వ్యవసాయ సహకార సంఘం ఎదుట అధ్యక్షుడు చీరిక సంజీవరెడ్డి జాతీయ పతాకాలను ఎగురవేశారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈసీ విద్యాసాగర్, మిలీనియం, బాలగాయిత్రి స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అరవింద్ సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో 70 మీటర్ల జాతీయ జెండాను వీధుల గుండా ఊరేగించారు.

చౌటుప్పల్ గ్రామీణం, న్యూస్‌టుడే: చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మంగళవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఎస్. నవీన్‌కుమార్, ట్రాఫిక్ పీఎస్‌లో ఎస్సై మధుసూదన్, లక్కారంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ దీప, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు.

నాంపల్లి(మర్రిగూడ), న్యూస్‌టుడే: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ దండిగ నాగమణి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి పి.శైలజ, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై పి.దీవంతరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బోయపల్లి రాంశెట్టి, తెరాస కార్యాలయం వద్ద అధ్యక్షుడు పానగంటి వెంకన్నగౌడ్,



మునుగోడు మండలం బోడంగిపర్తిలో..

భాజపా కార్యాలయం వద్ద అధ్యక్షుడు టి.స్వామిరెడ్డి, బస్టాండ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మాధవయ్య, ఎంఈవో గురువారావు, ఏవో మల్లేష్, ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు వినోద్‌రెడ్డి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ఎ.కవిత, జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనయాచారి, సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో పులిరాజు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలలో జాతీయ జెండాలను ఎగురవేశారు.

మర్రిగూడ, న్యూస్‌టుడే: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం మర్రిగూడ మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బీఆర్ అంబేద్కర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనంతరాజు గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ బాలగంగిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి మాస నీలిమ, అమరవీరుల స్థూపం వద్ద స్వాతంత్య్ర సమరయోధుడు పొనుగోటి మాధవరావు, జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయుడు భిక్షం, ప్రభుత్వ ఆదర్శ కళాశాల వద్ద ప్రిన్సిపల్ అభిలాష్, డిగ్రీ కళాశాల వద్ద కరస్పాండెంట్ విజయరామారావు, గ్రంథాలయం వద్ద అధికారి శ్యాంసుందర్‌రెడ్డి, బస్టాండ్‌వద్ద కంట్రోలర్ బూరుగు నర్సింహ, టెలిఫోన్ కేంద్రంలో సాంకేతిక సహాయకుడు వెంకటయ్య, వసతీ గృహాలు, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక సేయింట్‌మేరిస్, గాయత్రీ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



చౌటుప్పల్ ఠాణాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్

సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు

బోడంగిపర్తి(చండూరు), న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలు చేపడితే ప్రజల్లో చిరకాలం గుర్తిండిపోతామని మంచికంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎన్ఆర్ఐ డా. మంచికంటి లక్ష్మయ్య అన్నారు. బోడంగిపర్తిలోని మంచికంటి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ విద్యాలయాల 9వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బోడంగిపర్తిలో మంచికంటి ట్రస్ట్ ద్వారా వందల మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న డా. మంచికంటి లక్ష్మయ్య సేవలను పలువురు కొనియాడారు. చండూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, విద్యాలయాల ఉపాధ్యాయులు సన్మానించారు. తెలంగాణ రాజకీయ ఐకాస నాయకుడు డా.తోట నర్సింహచారి, పర్యావరణ ఉద్యమకారుడు రవీందర్‌లు ఆయనకు మొక్కలు అందజేసి సన్మానించారు. అనంతరం పది, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు మంచికంటి వెంకటరమణ, బుక్క బాలకిషన్, డా.మంచుకొండ రంగయ్య, సర్పంచి తోటకూరి శ్రావణి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాములు, మోహన్‌రావు, విద్యాకమిటీ ఛైర్మన్లు బి. రామలింగం, కె. రామలింగం తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న డా. మంచికంటి లక్ష్మయ్య

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

మర్రిగూడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా సంఘాల లక్ష్యమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మర్రిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, సమస్యల సాధనకోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుపర్చడంలేదని విమర్శించారు. ఈ నెల 24న నల్లగొండలో జరిగే తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆవిర్భావ సభ జరుగుతుందన్నారు. అనంతరం ఆవిర్భావ సభ చేతి పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో అమ్ ఆద్మీ పార్టీ నాయకుడు యాదయ్య, నక్క యాదీశ్వర్, ఈద భాస్కర్, గుండెబోయిన నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

నందనవనంలా యాదాద్రి

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: యాదాద్రి సుందరీకరణలో భాగంగా ఇటీవల గుట్ట పట్టణంలో విస్తరించిన రహదారుల మధ్యలో క్రోటన్, పైకాస్ రకాలకు చెందిన పూల మొక్కలు, అలంకరణ మొక్కలను మంగళవారం నాటారు. దీంతో రహదారి నూతన హంగులు సంతరించుకొని ఆకర్షనీయంగా మారింది. మొక్కలతో పాటు గ్రీనరీ ఏర్పాట్లు చేయనున్నట్లుగా అక్కడి సిబ్బంది తెలిపారు. దీంతో మరింత ఆకర్షణీయంగా రహదారి మారనుంది.



నాటిన మొక్కలతో యాదగిరిగుట్ట ప్రధాన రహదారి

ఆలయంలో ఆరాధనలు

☛ శ్రావణ భక్తుల సందడి

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో మంగళవారం భక్తజనులు మొక్కు పూజలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆరాధించారు. ఒక వైపు ఆస్థానపరంగా పూజలు.. మరో వైపు భక్తుల ఆర్జిత పూజలతో సందడి ఏర్పడింది. వరుస సెలవులు కావడంతో నాలుగు రోజులుగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేకువజాము నుంచి శ్రీ స్వామి దర్శనానికై భక్తులు బారులుతీరి కనిపించారు. పంద్రాగస్టు సందర్భంగా పలువురు భక్తులు శ్రీ లక్ష్మీనరసింహుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టడం విశేషం. వేకువజామున సుప్రభాతం చేపట్టిన పూజారులు ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించారు. తులసీ దళాలతో అర్చించారు. మండపంలో వేదమంత్రపఠనాల మధ్య శ్రీ సుదర్శన నారసింహహోమం నిర్వహించాక నిత్యకల్యాణోత్సవాన్ని చేపట్టారు. పాంచరాత్ర ఆగమశాస్త్రరీత్యా జరిగిన కల్యాణంలో పలువురు భక్త దంపతులు పాల్గొని ఆశీస్సులు పొందారు. శ్రీ లక్ష్మీసమేతుడైన నారసింహుడిని గజవాహనంపై అధిష్ఠింపచేసి సేవోత్సవాన్ని చేపట్టారు. మహామండపంలో సహస్రనామాలతో ఆరాధిస్తూ అష్టోత్తరం నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార సేవోత్సవాలను శాస్త్రోక్తంగా చేపట్టారు. రాత్రి శ్రీ లక్ష్మీనరసింహుల ప్రతిష్ఠమూర్తులను ఆరాధించి సహస్రనామార్చన జరిపారు.



శ్రీ సుదర్శన నారసింహహోమం నిర్వహిస్తున్న యాజ్ఞికుడు

ఆకుపూజ: క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామికి తమలపాకులతో అర్చించడం ఆచారం. ఆ క్రమంలోనే పుష్కరిణి చెంతగల ఆంజనేయస్వామి గుళ్లో వేదమంత్రాల మధ్య తమలపాకులతో అర్చన జరిపారు. ముందస్తుగా సింధూరంతో అలంకరించి అభిషేకించారు. చరమూర్తుల ఆలయంలో రామలింగేశ్వరుడిని ఆరాధిస్తూ నిత్యపూజలు కొనసాగాయి.



యాదాద్రి బాలాలయం చెంత భక్తజనం

ముఖ్యుల పూజలు: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బాలాలయాన్ని మాజీ మంత్రి చెరకు ముత్యంరెడ్డి, జెన్‌కో డైరెక్టర్ కేఆర్కే రెడ్డి వేర్వేరుగా మంగళవారం సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించి పూజలు చేపట్టారు. వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. దర్శన అనంతరం పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 90302 18788.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 49878.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

EDUCATION

Spot Admissions. B.Sc Agriculture (Maharastra)/ Rajasthan). Homeopathy, MBBS, Abroad. ✆ 91332 89283.

REAL ESTATE

PLOT FOR SALE

చిట్యాలకు దగ్గర్లో ప్రపోస్డ్ 200 Ft రోడ్డుకు ఆనుకొని రామన్నపేట మండల హెడ్‌క్వార్టర్స్, జిల్లాకోర్టు, రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో సాయిబృందావనం వెంచర్లో, ఇళ్ళప్రక్కన 133 గజాలు 2.25 లక్షలు. స్పాట్ రిజిస్ట్రేషన్. ★ గ్రూపుగా కొన్నవారికి స్పెషల్ డిస్కౌంట్ కలదు. Ph: 8008393365

JOBS

Wanted Experienced Team Leader Sal(15k-20k) For Nalgonda & Miryalaguda & Collection Executives (Sal 10k-15k) For Suryapet For DDF Partner Of Bajaj Finance For 2 Wheeler; Contact: 7993769101/ 7207297354. mail: hr@padmasai.in

Job Supported Medical Coding & CPC Traning for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Ameerpet & Dilsukhnagar. 9642830333.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్రదించండి. ✆ 9550082383

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడీటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

తాండ్రపాపారాయ వెలమ సత్రం శ్రీశైలంలో పనిచేయుటకు అడ్మిన్ ఆఫీసర్ (50 సం॥ పైబడి డిగ్రీ చదివిన) సూపర్‌వైజర్, కంప్యూటర్ నాలెడ్జ్‌గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం + ఉండుటకు వసతి + ఉచిత భోజనం. ఆల్ ఇండియా వెలమ అసోషియేషన్, హిమాయత్‌నగర్. ✆ 9246559119/ 9160672023

MSWIPE టెక్నాలజీ Pvt. Ltd. జీతం 8 to 15 వేలు. స్వైపింగ్ మిషన్స్ సేల్స్ చేయుటకు Executives కావలెను. 7306518841.

WANTED 10th Passed (ITI & Diploma) Work in Cement Industry (Perment Job), Age: Below 35 yrs. Sal+Room. ✆ 73869 54287.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

SSBS ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు కం., కంప్యూటర్ ఆపరేటర్, ఇన్‌ఛార్జ్‌లు, టీమ్ లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 15,000 - 20,000. ✆ 72860 55526, 70953 08439.

ఐడియా షోరూం, నల్లగొండలో పనిచేయుటకు Sales Promoters & Lady Telecallers (Experience ఉన్నవారు) కావలెను. Cell: 98481 05908.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టీ+బో 9000/- సం: 9493609403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం

ఆలేరు, న్యూస్‌టుడే: ఆలేరు పట్టణ వస్త్ర వ్యాపారుల సంఘం వార్షికోత్సవం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా ఆసు యంత్రం రూపకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశంను సన్మానించారు. సంఘ పరంగా ఆలేరు మండల పరిధిలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆసంఘం ప్రతినిధులు చెప్పారు. అనంతరం అమ్మఒడి, జీవనజ్యోతి అనాథల ఆశ్రమాలలోని 25 మందికి దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పసుపునూరి వీరేశం, బేతి క్రిష్ణహరి, బి.నర్సింహులు, కె.పవన్, సీహెచ్.ప్రకాష్, కె.నరేందర్, బి.నర్సింహ పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలకు అభినందన

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో యాదగిరిగుట్టలో విధులు చేపడుతూ ఉత్తమ సేవలు అందించిన పీసీ యాదగిరి, అటవీశాఖ బిట్ అధికారి శ్రీనివాస్‌లను మంగళవారం గుట్టలో నాయకులు, అధికారులు కలిసి అభినందనలు తెలిపారు.

పతాక కీర్తి

(మొదటి పేజీ తరువాయి) రూ. 30 కోట్లు ఖర్చుచేశాం. మత్స్య శాఖలో ఈ ఏడాది 1676 చెరువుల్లో 5 కోట్ల చేపపిల్లలను నూరు శాతం రాయితీతో వదలడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం.

డిసెంబరు నాటికి మిషన్ భగీరథ

ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా జిల్లాలో రూ.3 వేల కోట్ల అంచనాతో చేపడుతున్న 3,400 కి.మీ. పైపులైన్ పనులు ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి జిల్లాలోని 1700 ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తాం.

వడివడిగా సాగునీటి ప్రాజెక్టుల పనులు

దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన చిన్ననీటి వనరులను సంరక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మిషన్ కాకతీయ పనులు మొదలెట్టింది. ఇప్పటివరకు జిల్లాలో మూడు దశల్లో రూ. 137 కోట్లతో 695 చెరువుల పనులు పూర్తి చేశాం. వీటి ద్వారా 50 వేల ఎకరాల ఆయకట్టును అభివృద్ధిలోకి తెచ్చాం. ఎమ్మార్, ఎస్ఎల్‌బీసీ ద్వారా జిల్లాలో 516 గ్రామాలకు తాగు, 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనేది లక్ష్యం. నాగార్జునసాగర్ కాల్వల ఆధునికీకరణకు ఇప్పటివరకు రూ.270 కోట్లు ఖర్చుచేశాం. డిండి ఎత్తిపోతల పథకానికి ఇప్పటికే 5 వేల ఎకరాల భూమిని సేకరించాం. జలాశయాల పనులకు రూ.4,637 కోట్లకు టెండర్లు పిలిచి ఏజెన్సీలతో ఒప్పందం కుదుర్చుకున్నాం.

24 గంటల నిరంతర విద్యుత్తు

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం గత నెల 18 నుంచి వ్యవసాయానికి 24గంటలూ నిరంతర విద్యుత్తునిస్తున్నాం. ఈ పథకం ద్వారా జిల్లాలోని 1.75 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. రూ.12 కోట్లతో కొత్తగా 8 విద్యుత్తు ఉపకేంద్రాలను నిర్మించాం. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏకగవాక్ష పద్ధతిలో ప్రవేశపెట్టిన టీఎస్ ఐపాస్ కింద నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 90 పరిశ్రమలు రూ. 256 కోట్ల పెట్టుబడితో 4600 మందికి ఉపాధి కల్పించారు.

గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు

జిల్లాలోని మొత్తం 502 గ్రామ పంచాయతీలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.5.49 కోట్లు 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. వీటి ద్వారా ఆయా గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఉపాధిహామీ పథకం ద్వారా ఇప్పటికే 53 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలోని రెండు పురపాలికలకు, ఒక నగర పంచాయతీకి రూ.38.09 కోట్లు నిధులు విడుదలయ్యాయి. అమృత్ పథకంలో భాగంగా నల్గొండ, మిర్యాలగూడల్లో మంచినీటి సరఫరా, పార్కుల అభివృద్ధి తదితర పనులకు రూ. 164 కోట్లు మంజూరు చేశాం.

శిశు, మహిళాభివృద్ధికి ఎనలేని కృషి

జిల్లాలోని 2వేల అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 86 వేల మంది గర్భిణీ, బాలింతలు, స్త్రీలు, శిశువులు సేవలు పొందుతున్నారు. జిల్లాలో ఆరోగ్యలక్ష్మి పథకం అమలు సమర్థవంతంగా చేసినందుకు జిల్లాకు ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషం. దీని స్ఫూర్తితో మరింత మందికి క్షేత్రస్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటాం. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 1319 కేసీఆర్ కిట్లను పంపిణీ చేశాం. ఆరోగ్య శ్రీ పథకం కింద 15061 మందికి చికిత్సలు అందించగా..రూ. 38.63 కోట్లు ఖర్చు చేశాం. జిల్లా కేంద్రాసుపత్రి 250 పడకల నుంచి 550 పడకల స్థాయి పెంపునకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 150 పడకల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తాం. చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి త్రిఫ్ట్ పథకం ద్వారా 12 ప్రాథమిక సహకార సంఘాలకు రూ. 1.36 కోట్లు మంజూరు చేశాం. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా క్యాష్ క్రెడిట్ పథకం ద్వారా 11 చేనేత సహకార సంఘాలకు 81 లక్షలను మంజూరు చేశాం.

శాంతి భద్రతలు

జనమైత్రి, ఆడపిల్లల సంరక్షణ, ఉచిత వైద్య శిబిరాలు, ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్, అమ్మనన్ను అమ్మకే బడుగు బలహీన వర్గాల నిరుద్యోగులకు భోజన వసతి కల్పించడం లాంటి కార్యక్రమాల ద్వారా జిల్లా పోలీసులు ప్రజలకు పలు రంగాల్లో సేవలు అందిస్తున్నారు. శాంతిభద్రతల రక్షణలో పోలీసులు భేషుగ్గా వ్యవహరిస్తున్నారు. షీటీంల ద్వారా మహిళల రక్షణకు పాటుపడుతున్నారు.

హాజరైన ప్రముఖులు: కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టరు గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, సంయుక్త కలెక్టరు నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, వేముల వీరేశం, జిల్లా అధికారులు, పోలీసులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు.

ఎట్‌హోంలో సమరవీరులకు సన్మానం

సాయంత్రం కలెక్టరు బంగ్లాలో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరవీరులకు కలెక్టను గౌరవ్ ఉప్పల్ సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థుఉ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలు శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను ముఖ్యఅతిథి, ఎంపీ, కలెక్టరు ప్రశాంస పత్రాలు ఇచ్చి అభినందించారు.

సమ్మె ఒకరిది.. సొమ్మొకరిది



హుజూర్‌నగర్‌కు ఇటీవల వచ్చిన నియంత్రికలను దింపుతున్న కార్మికులు

- కాసుల వర్షం కురిపిస్తున్న కొత్త నియంత్రికలు
- ఒక్కోదానికి రూ.10 వేల నుంచి రూ.15 వేలు వసూలు
- సమ్మెను సొమ్ము చేసుకుంటున్న అధికారులు
- రైతుల నుంచి వసూలు చేసింది రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల పైమాటే

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే

ఎదుటి వారి అవసరాలను అవకాశంగా మలుచుకొని సొమ్ము చేసుకోవటం దారుణం. అదీ రైతుల అవసరాలను అడ్డుపెట్టుకొని కాసులు పిండుకోవటం మరీ దారుణం. వ్యవసాయానికి సాయం చేయాల్సిన చేతులు వసూళ్లకు పాల్పడితే అన్నదాతను ఆదుకునేదెవరు?.. సరిగ్గా ఇదే జరుగుతోంది ఉమ్మడి నల్గొండ జిల్లాలో. జరుగుతున్న సమ్మెను సొమ్ము చేసుకుంటున్నారు కొందరు అధికారులు. పెరిగిన వ్యవసాయ అవసరాలు, సామర్థ్యం మేరకు విద్యుత్తు సరఫరాకాక కాలిపోతున్న నియంత్రికలవల్ల మధ్యలోనే వ్యవసాయ పనులు ఆగిపోతున్నాయి. ఫలితంగా రైతులు నియంత్రికల కోసం పరుగులు పెడుతున్నారు. వారికి కొత్త వాటి ఆశ చూపి అక్రమ దందాకు తెరలేపుతున్నారు కొందరు.

పరిస్థితి ఏమిటంటే?: ఉమ్మడి జిల్లాలో ఉన్న 26 నియంత్రికల మరమ్మతు (ఎస్పీఎం) కేంద్రాల్లో నియంత్రికలను బాగు చేసే కార్మికులు ఈనెల 1 నుంచి సమ్మె చేస్తున్నారు. తమను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. వానాకాలం ప్రారంభం కావడంతో బోర్లు, బావుల కింద నార్లు ఎదిగి వస్తున్నాయి. దీంతో నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికితోడు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో మోటర్ల వినియోగమూ పెరిగింది. ఉన్న అన్ని మోటర్ల కింద నాట్లు వేసేందుకు రైతులు పనులు ప్రారంభించారు. నియంత్రికలకు విశ్రాంతి లేక పోవటం.. సామర్థ్యం మేరకు విద్యుత్తు రాక లోడు పెరిగి కాలిపోతున్నాయి. సమ్మెవల్ల మరమ్మతుల కేంద్రాలలో మరమ్మతులు జరగటం లేదు. అధికారులు వివిధ ప్రాంతాల నుంచి కొత్త నియంత్రికల్ని తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కాలిపోతున్న నియంత్రికల స్థానంలో.. కొత్తవాటిని అందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నియంత్రికలు రాష్ట్రంలో ఎక్కడున్నా తెప్పించి అవసరం ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా 100 కేవీ, 65 కేవీలకు డిమాండ్ అధికంగా ఉంది. ఇవే అధికంగా కాలిపోతున్నాయి. నాలుగు రోజుల కిందట కూడా వివిధ జిల్లా నుంచి 260 కొత్త నియంత్రికల్ని తెప్పించారు. వాటిని మిర్యాలగూడెం, భువనగిరి, సూర్యాపేట, నల్గొండలోని కేంద్రాల్లో నిల్వ చేశారు. తిరిగి ఆయా ప్రాంతాల నుంచి ఎక్కడికి అవసరం ఉంటే అక్కడికి తరలిస్తున్నారు. వచ్చినవి అన్ని కూడా అధిక సామర్థ్యం కలవి. 25 కేవీ నియంత్రికలు కాలిపోయిన చాలా వాటికి గ్యారెంటీ ఉండటంతో కంపెనీలకు తిప్పిపంపి మరమ్మతులు చేయిస్తున్నారు.

వసూళ్లకు పాల్పడుతున్నది ఇక్కడే: ప్రస్తుతం జరుగుతున్న సమ్మె వల్ల ఉమ్మడి జిల్లాలో 4,025 నియంత్రికలను మరమ్మతు చేయాల్సిఉంది. వీటిలో అన్ని రకాల నియంత్రికలు ఉన్నాయి. కాని మనకు అందుబాటులో ఉన్నవి 300 మాత్రమే. దీంతో డిమాండ్ పెరిగింది. రైతుల మధ్య పోటీ పెరిగింది. దీన్ని ఆసరా చేసుకొని కొత్త వాటిని ఇస్తామంటూ అక్రమ వసూళ్లకు తెరలేపారు కొందరు. మండల స్థాయిలో నియంత్రికలు అందించే అధికారులు తమ చేతి వాటం చూపుతున్నారు. సామర్థ్యం మేరకు నియంత్రికకు ధర నిర్ణయించి అమ్ముకుంటున్నారు. 100 కేవీలకు రూ.15 వేల వరకు వసూలు చేస్తుండగా, 65 కేవీ సామర్థ్యంగల నియంత్రికలకు రూ.8 వేల నుంచి 10 వేల వరకు వసూలు చేస్తున్నారు. రైతులు కూడ తమ అవసరాలు వెంటనే తీరుతాయని డబ్బులు ఇస్తున్నారు. అధికారులు కూడా.. 'పాత నియంత్రిక స్థానంలో కొత్తది వస్తుందని.. అది దీర్ఘకాలం మన్నుతుంద'ని ఆశపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు ఇప్పటికే రైతుల నుంచి రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు వసూళ్లు చేసినట్లు సమాచారం. అన్ని ప్రాంతాలలో ఈ వ్యవహారం నడుస్తున్నా రైతులు ఫిర్యాదు చేసేందుకు ముందు రావడం లేదు. ఎందుకంటే ఒక్కో నియంత్రిక కింద 5 నుంచి 10 మంది రైతులు పంటలను సాగుచేస్తున్నారు. ఫలితంగా అడిగిన సొమ్మును అందరు కలిసి ముట్టచెబుతున్నారు.

డబ్బులు అడిగితే.. ఫోన్ చేయండి

వెంకటేశ్వర్లు, మరమ్మతు కేంద్రాల డీఈ

మరమ్మతు కేంద్రాలలో కార్మికులు సమ్మె చేస్తున్న దృష్ట్యా ఇబ్బంది కలగకుండా రైతులకు కొత్త నియంత్రికలను సరఫరా చేస్తున్నాం. చెడిపోయిన వాటి స్థానంలో కొత్తవి ఉంటే కొత్తవి, మంచివి.. నడిచేవి ఉంటే వాటిని అందిస్తున్నాం. దీనికి ఏ స్థాయిలోనూ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైనా అడిగితే తన సెల్ నెంబర్ **94408 13514**కు ఫిర్యాదు చేయవచ్చు. కార్మికులు సమ్మెలో ఉన్నందున రైతులు నియంత్రికలు దింపుకునేందుకు మాత్రం సహకరించాలి. అది మినహా ఇక ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకూడదు.

పరికరాలున్నా.. కొరవడిన వసతి

- వినియోగానికి దూరంగా భూసార పరీక్ష కేంద్రాలు

చౌటుప్పల్, న్యూస్‌టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్తగా 53 మినీ భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వీటి ఏర్పాటుకు అవసరమైన ప్రయోగ పరికరాలు, రసాయనాలు ఇప్పటికే వ్యవసాయ విస్తరణాధికారులకు అప్పగించారు. రూ.లక్షల విలువైన ఈ ప్రయోగ పరికరాలతో వ్యవసాయ విస్తరణాధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో మినీ భూసార ప్రయోగశాలలు ప్రారంభించాల్సి ఉంది. గ్రామాల్లో ఈ ప్రయోగశాలలు ఏర్పాటు చేయడానికి నీరు, కరెంటు వసతి ఉన్న భవనాలు అవసరం. ప్రభుత్వ భవనాలు లేదా అద్దె లేకుండా ప్రైవేటు ఇళ్లు దొరకడం లేదనే కారణంతో నెలలు గడుస్తున్నా ఈ మినీ ప్రయోగశాలలు ప్రారంభం కావడం లేదు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. జిల్లా కేంద్రంలోని భూసార పరీక్ష కేంద్రం ఒక్కటే ఇప్పుడు జిల్లా అంతటికీ దిక్కయింది. అక్కడా తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో మొక్కుబడిగా భూసార పరీక్షలు జరుగుతున్నాయి.



చౌటుప్పల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రయోగశాల పరికరాలు

భూసార పరీక్షలతో వృథా ఖర్చు తగ్గుతుంది

వ్యవసాయ రంగంలో రైతులు నష్టపోవడానికి పెట్టుబడులు పెరగడం ఒక ప్రధాన కారణం. పెట్టుబడుల్లో అధికశాతం ఎరువులు, క్రిమి సంహారకాల కొనుగోలుకే ఖర్చవుతుంది. అవసరం లేకున్నా తోటి రైతును చూసి కొందరు రైతులు ఎరువులు వాడి డబ్బు వృథా చేసుకుంటున్నారని గుర్తించారు. అతని భూమిని పరీక్ష చేస్తే ఆ భూమిలో ఉన్న పోషకాలు, లోపాలు తేటతెల్లమవుతాయి. ఆ భూమి సారాన్ని బట్టి ఏ పంట వేస్తే దిగుబడి వస్తుంది అనేది తెలుస్తుంది. భూమిలో ఏయే పోషకాల లోపాలున్నాయో, వాటిని సవరించడానికి ఏ ఎరువులు వాడాలో కూడా కనిపెట్టగల్గుతారు. మనిషికి ప్రయోగశాలల్లో ఆరోగ్య పరీక్షలు చేసి ఎక్కడ సమస్య ఉన్నదనేది గుర్తిస్తున్నారు. అనారోగ్యాన్ని నివారించడానికి ఔషధాలు సూచిస్తున్నారు. అదే తరహాలో ప్రయోగశాలల్లో మట్టి నమూనాలను సేకరించి భూమి ఆరోగ్య పరీక్షలు చేయడానికి ప్రయోగశాలలున్నాయి. ఈ పరీక్షల్లో పంట భూమిలోని లోపాలను కనిపెట్టవచ్చు. వాటిని నివారించడానికి వ్యవసాయ శాఖ అధికారులు, నిపుణుల నుంచి సలహాలు పొందవచ్చు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఒకే ఒక్క భూసార పరీక్ష కేంద్రముంది. జిల్లాలో సుమారు లక్ష ఎకరాల వరకు పంటలు సాగయ్యే భూమి ఉంది. తాజాగా ప్రతీ వ్యవసాయ విస్తరణాధికారి పరిధిలో ఒక మినీ భూసార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారికి లక్షల రూపాయల విలువైన భూసార పరీక్ష పరికరాలను అందజేశారు. ఆ ప్రయోగశాలల్లో ఎక్కడికక్కడే భూసార పరీక్షలు చేసి రైతులకు సూచనలివ్వాలనేది ప్రభుత్వం ఆలోచన. దీనివల్ల రైతులకు ఎరువులకోసం చేసే అనవసరపు ఖర్చు ఆదా అవుతుంది. భూసారానికి తగిన పంటలు వేసి అధిక దిగుబడులు సాధించే అవకాశముంది.

10,370 నమూనాలు సేకరించాం

– హరినాథ్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, యాదాద్రి భువనగిరి

ప్రభుత్వం జిల్లాలో 53 మంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించింది. వారిలో 46 మంది విధుల్లో ఉన్నారు. ప్రతీ ఏఈవో పరిధిలో ఒక మినీ భూసార పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడానికి పరికరాలను సరఫరా చేసింది. ఈ పరీక్షలు చేయడం కోసమే రైతుల సమగ్ర సర్వే సమయంలోనే జిల్లా అంతటా మెట్ట భూమిలో 10 ఎకరాలకు ఒక మట్టి నమూనా, తరి భూమిలో రెండున్నర ఎకరాలకు ఒక మట్టి నమూనా చొప్పున 10,370 మట్టి నమూనాలను రైతుల నుంచి సేకరించి సిద్ధంగా పెట్టుకున్నాం. ఒకసారి భూసార పరీక్ష చేయిస్తే మూడు సంవత్సరాల వరకు ఆ ఫలితాలు వర్తిస్తాయి. భవన వసతులను సమకూర్చుకుని ప్రయోగశాలలు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం.

మహోత్తర వేడుక.. స్వాతంత్ర్య కానుక







భువనగిరిలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



నల్గొండలో..





భారతమాతకు జేజేలు: సూర్యాపేటలో చిన్నారుల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా జిల్లాలో వాడవాడలా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు, పార్టీ, సంఘాల కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విద్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ప్రధానాకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య సమర యోధులు, సంప్రదాయ వేషధారణతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు.

-న్యూస్‌టుడే బృందం



సూర్యాపేటలో.. పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి



భువనగిరి: అభివాదం చేస్తున్న విప్ సునీత, పక్కన కలెక్టర్ అనిత, డీసీపీ గిరి



నల్గొండలో అభివాదం అందుకుంటున్న శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్



నల్గొండలో చిన్నారుల నృత్యం



సలాం: నల్గొండలో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన



నల్గొండలో విద్యార్థుల కరాటే ప్రదర్శన



సాంస్కృతిక సంబురం



అమ్మ కరుణించి కాపాడు తల్లి

భువనగిరి



జయహో...



మరువం మీ త్యాగం: అమరుడికి సలాం చేస్తున్న చిన్నారులు



నల్గొండ కవాతు మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న అతిథులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నగర ప్రముఖులు, తదితరులు



నారాయణపురంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో...



సూర్యాపేట: జడ్పీహెచ్ఎస్ కుడకుడ విద్యార్థుల ప్రదర్శన



నేతన్నకు భరోసా: భువనగిరిలో



అదిరింది మిషన్ : నల్గొండలో...



దప్పిక తీరుస్తాం: సూర్యాపేటలో...

పబ్లిక్ క్లబ్‌లో పంద్రాగస్టు వేడుకలు వివాదాస్పదం

- నిరసనగా ధర్నాకు దిగిన మాజీమంత్రి దామోదర్‌రెడ్డి
- కాంగ్రెస్ శ్రేణుల అరెస్టు
- సొమ్మసిల్లిపడిపోయిన ఆర్డీఆర్


దామోదర్‌రెడ్డి ధర్నాకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్డీఆర్

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ సభ్యులైన తెరాస, కాంగ్రెస్ వర్గీయుల మధ్య నెల కొన్న వివాదం తీవ్రమవుతోంది. మంగళవారం పంద్రాగస్టు వేడుకలను నిర్వహించే క్రమంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయగా... అందుకు నిరసనగా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ధర్నాకు దిగడంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, తెరాసల మధ్య ఆధిపత్య పోరుకు వేదికైంది. క్లబ్‌లో స్వాతంత్ర్య వేడుకలకు పోటాపోటీగా నిర్వహించేందుకు రెండు వర్గాలు ఆహ్వాన పత్రికలను పంపి సభ్యులను భారీగా సమీకరించుకున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నాయకులు, క్లబ్ మాజీ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి వర్గం సభ్యులు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి క్లబ్‌కు ర్యాలీగా బయలుదేరారు. వివాదం జరగకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా కొత్త బస్టాండు సమీపంలో వేణారెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ధర్నా ఉద్రిక్తం.. ఎమ్మెల్యే పద్మావతి మద్దతు

కాంగ్రెస్ శ్రేణుల అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి ఆర్.దామోదర్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి స్థానిక గాంధీ విగ్రహం వద్ద ధర్నాకు దిగారు. నిరసన కార్యక్రమానికి కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి, వివిధ మండల పార్టీ అధ్యక్షులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. పలుమార్లు పోలీసులు ధర్నా విరమించాలని కోరగా, అరెస్టయిన కాంగ్రెస్ నాయకులను విడుదల చేసి సూర్యాపేటకు తీసుకొచ్చేవరకు విరమించమని భీష్మించారు. పోలీసులు భారీ సంఖ్యలో అక్కడకు చేరుకొని కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి, పోలీసులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. స్వల్ప తోపులాటలో దామోదర్‌రెడ్డి కింద పడిపోగా ఆయన తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఆయనతోపాటు కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, సుమారు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేస్తుండగా సొమ్మసిల్లి పడిపోయిన మాజీ మంత్రి ఆర్.దామోదర్‌రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిని సూర్యాపేట ప్రాంతీయ ఆసుపత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స అందించారు. దామోదర్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య: కోదాడ ఎమ్మెల్యే పద్మావతి


మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: పబ్లిక్ క్లబ్‌లో జెండా ఆవిష్కరణకు శాంతియుతంగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను, సభ్యులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మంగళవారం ప్రాంతీయ ఆసుపత్రిలో దామోదర్‌రెడ్డిని పరామర్శించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల నేరెళ్ల ఘటనలో పోలీసులు, ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఇక్కడా అమలు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. గాంధీ తీసుకొచ్చిన స్వాతంత్ర్య భారతదేశంలో ధర్నా నిర్వహించే హక్కు ఎవరికైనా ఉందని, అక్రమ అరెస్టులు చేస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ శ్రేణులు, రాంరెడ్డి దామోదర్‌రెడ్డిల అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ నాయకులు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ శాసన సభ్యులు వేదాసు వెంకయ్య, చెవిటి వెంకన్నయాదవ్, తండు శ్రీనివాస్ యాదవ్, గుడిపూడి నర్సయ్య, అబ్దుల్ రహీం, వడ్డేపల్లి రవి, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, షాహీన్‌అంజద్‌అలీ, అంగిరేకుల నాగార్జున, చకిలం రాజేశ్వర్ రావు, చెంచల శ్రీను, బైరు శైలేందర్, జహీర్, ఈద ప్రవీణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టుల పరంపర..

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: పబ్లిక్ క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్లబ్ మాజీ కార్యదర్శి వేణారెడ్డి, సభ్యులు గోపగాని వెంకటనారయణ, బైరు వెంకన్న, చకిలం రాజేశ్వరరావు, నూకల సుదర్శన్ రెడ్డి, చెంచల శ్రీను, సయ్యద్‌సలీం, ఆయూబ్‌ఖాన్, బొల్లె జానయ్య, జావిద్, నాగుల వాసు, బైరు శైలేందర్, రావుల రాంబాబును స్థానిక కొత్తబస్టాండు సమీపంలో పోలీసులు అరెస్టు ముందస్తుగా చేశారు. వారిని మేళ్లచెరువు పోలీసుస్టేషన్‌కు తరలించారు. పురపాలిక కార్యాలయంలో జరుగుతున్న జెండా ఆవిష్కరణకు కాంగ్రెస్ పార్టీ పురపాలిక ఫ్లోర్‌లీడర్ షాహీన్ బేగం, కాంగ్రెస్ నాయకుడు అంజద్ అలీ వెళ్తుండగా.. వారినీ అరెస్టు చేసి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించి వదిలివేశారు.

హామీలు నెరవేర్చకపోవడం కేసీఆర్ నైజం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

జైకేసారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సీఎం కేసీఆర్ నైజమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మంగళవారం రాత్రి చౌటుప్పల్ మండలం జైకేసారంలో అమరులైన సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు తిరందాసు గోపి, మాజీ సర్పంచి పాలమాకుల అంజయ్య విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములుతో కలిసి తమ్మినేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెరాస ప్రభుత్వంలో దళితులకు, బడుగు, బలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అంతక ముందు గ్రామంలో సీపీఎం నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహిచారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, జిల్లా కమిటీ సభ్యుడు చింతల భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సభలో ప్రసంగిస్తున్న తమ్మినేని వీరభద్రం, పక్కన జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు తదితరులు

వైద్యుల పర్యవేక్షణలో గర్భిణికి చికిత్స

కలెక్టర్ అదేశాలతో మెరుగైన వైద్యం

చింతపల్లి, న్యూస్‌టుడే: కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తీవ్ర గర్భంలో మృతిచెందిన శిశువుతో ఇబ్బందులకు గురైన గర్భిణికి వైద్యుల పర్యవేక్షణలో నల్గొండలోని జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. చింతపల్లి మండలంలోని ఘుడియగౌరారం గ్రామానికి చెందిన గార్లపాటి యాదమ్మకు ఈ నెల 12న రాత్రి కడుపునొప్పి రావడంతో కాన్పు కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా అక్కడ సరైన వైద్యం అందకపోవడంతో దేవరకొండ, నల్గొండ, ప్రైవేటు ఆసుపత్రి చుట్టూ తిరిగిన ఘటనపై మంగళవారం 'ఈనాడు' మినీలో 'ప్రసవ వేదన' శీర్షిక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ గౌరవ ఉప్పల్ ఆదేశానుసారం ఆమెను జిల్లా కేంద్ర ఆసుపత్రికి సోమవారం రాత్రి తరలించింది విదితమే. జిల్లా కలెక్టర్ అదేశాలతో యాదమ్మకు శస్త్రచికిత్స నిర్వహించి మృతి చెందిన శిశువును బయటకు తీశారు. యాదమ్మకు బీపీ ఎక్కువ కావడంతోపాటు రక్త కణాలు తక్కువగా ఉండటంతో ఆమె పరిస్థితి విషయంగానే ఉంది. బాధితురాలికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు స్త్రీ వైద్య నిపుణులు శోభారాణి మంగళవారం రాత్రి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

మెరుగైన వైద్యం అందించాలి

గర్భిణి గార్లపాటి యాదమ్మకు అధికారులు మెరుగైన వైద్యం అందించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాదమ్మను ఆయన పరామర్శించారు. కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లిన బాధితురాలికి వైద్యాధికారులు సకాలంలో వైద్యం అందించకపోవడంతో కడుపులో శిశువు మరణించి మూడు రోజులు ఉండటం బాధాకరమన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై విచారించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట చింతపల్లి భాజపా మండల అధ్యక్షుడు కుకుడపు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు నల్ల శంకర్, ఐతపాక నర్సింహా తదితరులు ఉన్నారు.


గర్భిణి యాదమ్మను పరామర్శిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి

ఒకే సారి మూడు జెండా పండుగలు

అడ్డగూడూరు, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో ఒకే చోట మూడు జెండా పండుగలు జరిగాయి. స్థానికంగా కాంగ్రెస్, తెదేపా నాయకులతోపాటు అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు ఒకే చౌరస్తాలో.. ఒకే సారి జెండాలను ఆవిష్కరించి ఎవరికి వారు తమ దేశ భక్తిని చాటుకున్నారు.


అడ్డగూడూరు చౌరస్తాలో వివిధ పార్టీలకు చెందిన మూడు జెండాలను ఒకేసారి ఎగురవేస్తున్న దృశ్యం

రక్షకా.. ఇదేమి చర్య

సూర్యాపేట అర్బన్, న్యూస్‌టుడే: సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ వివాదం నేపథ్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సమయంలో అక్కడికి చేరిన పార్టీ శ్రేణులు, జనాలను చెదరగొట్టడానికి టౌన్ ఎస్సై బాసిత్ చేతిలో లాఠీ లేదు. దీంతో పక్కనే వ్యాపారులు ఏర్పాటుచేసిన జాతీయ జెండాను చూసి ఆ కర్రను విరగ్గొట్టారు. కొంత భాగం తీసుకొని జెండా ఉన్న మిగతా కర్రను యథాతథ స్థితిలో ఉంచారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన జెండా కర్రను శాంతిభద్రతలు కాపాడాల్సిన ఎస్సై విరగ్గొడుతుండటాన్ని చూసి స్థానికులు అసహనం వ్యక్తంచేశారు.


జాతీయ జెండాను తొలగించడానికి ప్రయత్నిస్తూ..


కర్రను విరగొట్టి...


మిగిలిన కర్రను యథాతథంగా ఉంచుతున్న టౌన్ ఎస్సై బాసిత్


లాంచీ వద్ద పర్యాటకులు


లాంచీ స్టేషన్ వద్ద పర్యాటకుల సెల్ఫీ



సాగర్‌లో పర్యాటకుల రద్దీ

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: నాగార్జున సాగర్‌కు మంగళవారం పర్యాటకుల రద్దీ కొన సాగింది. వరుసగా మూడు రోజులపాటు సెలవులు రావడంతో హైదరాబాదు తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చారు. సాగర్‌కు వచ్చిన పర్యాటకులు నాగార్జునకొండ, ఎత్తిపోతల, బుద్ధవనం సందర్శించారు. మంగళవారం లాంచీస్టేషన్‌కు రూ.58వేల వరకు ఆదాయం వచ్చినట్లు పర్యాటక శాఖాధికారులు తెలిపారు.


నిరుపయోగంగా రైతు బజార్

కూరగాయలు పండించిన రైతులే నేరుగా విక్రయించేలా రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్‌లను ఏర్పాటు చేస్తుండగా... జిల్లా కేంద్రమైన నల్గొండలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. మార్కెటింగ్ శాఖ నిధులతో ఆరు మాసాల క్రితం రైతు బజార్‌ను నిర్మించారు. కానీ వినియోగంపై అధికారులు దృష్టిసారించడం లేదు. దీంతో కూరగాయలు పండించిన రైతులు నల్గొండలో దళారులకు పంట ఉత్పత్తులను అమ్ముకొని నష్టపోతున్నారు. విపణిలో ధర భారీగా పలుకుతున్నా అన్నదాతల చేతుల్లోకి అరకొరగానే డబ్బులు చేరుతున్నాయి. -నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే

రూ.80లక్షలు.. బజారు పాలు..!

● నల్గొండలో ప్రారంభానికి నోచుకోని రైతు బజారు ● నష్టపోతున్న రైతులు, వినియోగదారులు

రూ.80లక్షలతో నిర్మాణం..

నల్గొండలో రైతు బజార్‌ను రూ.80లక్షలతో నిర్మించారు. 30 గుంటల స్థలంలో అన్ని హంగులతో షెడ్లు, విక్రయశాలలను నిర్మించి రైతులే నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించారు. నియోజకవర్గ కేంద్రమైన నల్గొండ రైతు బజారులో నల్గొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లో కూరగాయలు పండించిన రైతులకు ఇందులో విక్రయించుకునే వీలుంది. నియోజకవర్గ పరిధిలో సుమారు 2వేల ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నారు. పాలకూర, మెంతికూర, కొత్తిమీర, టమాటా, వంకాయ, సొరకాయ, బీరకాయ, తోటకూర, మిర్చి, చిక్కుడు, కాకర, ములక్కాయలు, ఉల్లి వంటి అనేక రకాల కూరగాయలు పండిస్తున్నారు. ఎన్నో వ్యయప్రయాసలు కోర్చి వీటిని పండిస్తున్నా విక్రయించేందుకు రైతు బజార్ వినియోగంలో లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ఫలితంగా కమీషన్ ఏజెంట్లు చెప్పిన ధరలకే కూరగాయలు విక్రయించాల్సి వస్తుందని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. అనేక సమయాల్లో పెట్టుబడులు రాని పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోతున్నారు. నిల్వ చేసుకునేందుకు శీతల గిడ్డంగులు లేకపోవడమూ మరో కారణమని చెబుతున్నారు. జిల్లా కేంద్రంలో రైతు బజార్ వినియోగంలో లేకపోవడంతో అటు వినియోగదారులు.. ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైనే కూరగాయలు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

ఆరు నెలల క్రితమే నిర్మాణం పూర్తి..

నల్గొండలో 2000 సంవత్సరంలోనే డీఈవో కార్యాలయం వెనుక రైతు బజారు ఏర్పాటు చేశారు. ఎనిమిదేళ్ల అనంతరం మూతపడింది. ఆ స్థలాన్ని విద్యార్థుల వసతిగృహానికి కేటాయించారు. జిల్లా కేంద్రంలో రైతుబజార్ కోసం చాలారోజులుగా రైతులు పోరాటం చేశారు. స్పందించిన జిల్లా అధికారులు నల్గొండ మార్కెట్ యార్డులో స్థలం కేటాయించారు. గతేడాది రూ.80 లక్షలతో నిర్మాణ పనులు మొదలెట్టారు. ఆరు నెలల క్రితమే పనులు పూర్తయ్యాయి. కానీ ఇంకా ప్రారంభానికి నోచుకోవటం లేదు.

98 మంది రైతులకు ఉపయోగం

రైతు బజార్‌లో 98 మంది రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశముంది. ఇంతవరకు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. కూరగాయలు పండించే రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోలేదు. రైతుబజార్ నిరుపయోగంగా ఉండటంతో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు. ఎస్టేట్ అధికారి, సిబ్బంది నియామకంలోనూ జాప్యం జరుగుతోంది.

నియామక ప్రక్రియ పూర్తికాలేదు..

అలీం, ఏడీ, మార్కెటింగ్ శాఖ

రైతు బజారు ఎస్టేట్ అధికారి నియామక ప్రక్రియ పూర్తికాలేదు. ఆ ప్రక్రియ పూర్తయ్యాక రైతు బజార్‌ను ప్రారంభిస్తాం. కూరగాయలు పండించే రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తాం.


కూరగాయలు విక్రయించే స్టాల్స్



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11 సెప్టెంబరు*

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

ఉద్యోగాలు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

* మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
* అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
* ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *11 సెప్టెంబరు*

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to

pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | **Maximum Marks: 80** | **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. 3001 × 749 ÷ 1001 – 1399 = ?

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True

II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left Q R T X U P W V S Right (all facing ↑)

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔ ✕ II. ✕ ✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!



ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్దర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!





తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK

▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి



జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.


మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	




బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?



మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

జాతీయ స్థాయికి రెండు పాఠశాలలు నామినేట్: డీఈవో

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ విద్యాలయ జాతీయ స్థాయికి జిల్లాలోని రెండు పాఠశాలలు నామినేట్ అయ్యాయని డీఈవో ఏలే చంద్రమోహన్ తెలిపారు. మంగళవారం నల్గొండలో విలేకరులతో మాట్లాడారు. కట్టంగూర్ మండలం చెర్వు అన్నారం ఎంపీపీఎస్, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల ఎంపీయూపీఎస్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికై జాతీయ స్థాయికి నామినేట్ అయ్యాయని పేర్కొన్నారు. శాలిగౌరారం మండలం వంగమర్తి ఎంపీపీఎస్, మాడ్గులపల్లి మండలం చర్లగూడెం ఎంపీపీఎస్, కనగల్ మండలం శాబ్దులాపూర్ ఎంపీపీఎస్, కనగల్ కేజీబీవీ, చిట్యాల మండలం గుండ్రాంపల్లి జి.ప.ఉ.పా, మర్రిగూడ మండలం ఖుదాబక్షపల్లి జి.ప.ఉ.పా, చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ జి.ప.ఉ.పా, చండూరు మండలం కస్తాల అంబేడ్కర్ కాలనీ ఎంపీపీఎస్, నల్గొండ మండలం సుందరయ్యనగర్ కాలనీ ఎంపీపీఎస్, పెద్దవూర మండలం హిల్‌కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు జిల్లా స్థాయిలో ఉప విభాగాల వారీగా ఎంపికయ్యాయని వెల్లడించారు.

తలకిందులుగా జాతీయ పతాకం

నకిరేకల్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నకిరేకల్‌లో అపశృతి చోటుచేసుకుంది. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జాతీయపతాకాన్ని తలకిందులుగా ఎగురవేసి జెండావందనం పూర్తిచేశారు. ఆ వెనువెంటనే పొరపాటును గుర్తించి పతాకాన్ని కిందికి దింపి సరిచేశారు. మళ్లీ ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. జెండా ఏర్పాట్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై తహసీల్దారు రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

● నకిరేకల్ ప్రధాన కూడలిలోని ఎస్‌బీఐ శాఖపై ఆవిష్కరించిన జాతీయ పతాకాన్ని ఉదయం 11.30 గంటల వరకే తొలగించడం గమనార్హం.

పొట్టేలుకు జాతీయజెండా కట్టిన లబ్ధిదారుడు

భువనగిరి: భువనగిరిలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. శకటాల ప్రదర్శనలో భాగంగా పశుసంవర్ధక శాఖ నిర్వహించిన ప్రదర్శనలో ఒక గొర్రె పొట్టేలుకు లబ్ధిదారుడు జాతీయ జెండాను కట్టారు. గమనించిన కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, అధికారులు పతాకాన్ని తొలగించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి (ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోర్క్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్వేర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఎస్వీబీసీ — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మి, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO — ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ

వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున మొక్కజొన్న ఎండుతోంది. పలు రకాల వ్యాధులు సోకుతున్నాయి. మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు.



ఎండిపోతున్న మొక్కజొన్న

వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన మొక్కజొన్న చేలలో ఆకులు ముడుచుకుంటున్నాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రా. మల్టి-'కె' గానీ 20 గ్రాముల యూరియా గానీ కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, శివ్వంపేట

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్ఠంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.

పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్‌లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం





స్వాతంత్ర్య సమరయోధులను పలకరిస్తున్న శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్



చిట్యాలలో కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో 555 మీటర్ల త్రివర్ణ పతాకం ప్రదర్శన



మిర్యాలగూడలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీవో, పురపాలిక అధ్యక్షురాలు



నాంపల్లిలో భారతదేశం ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



నల్గొండ తెదేపా కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న బిల్యానాయక్



భాజపా జిల్లా కార్యాలయంలో ...

నల్గొండ లీగల్, న్యూస్‌టుడే: ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని జిల్లా జడ్జి తిరుమలరావు అన్నారు. నల్గొండలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కోర్టుపై జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని ఆకాంక్షించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. న్యాయమూర్తులు సీపీ.విందేశ్వరీ, కళ్యాణ్‌చక్రవర్తి, శారదాదేవి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ప్రభాకరరావు, రోజారమణి, రాణి, బార్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వర్, చక్రవర్తి పాల్గొన్నారు.

నల్గొండ అర్బన్: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రంతో పాటు సమీప ప్రాంతాల్లోని ప్రజలు ఉత్సవాలు తిలకించేందుకు తరలివచ్చారు. ఉదయం 9 గంటలకు శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్ జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బాలసదన్ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన తైక్వాండో ప్రదర్శన అలరించింది.

ఆస్తుల పంపిణీ... అనంతరం డీఆర్‌డీఏ, శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ, మెప్మా, ఇండస్ట్రియల్, డ్వామా ఆధ్వర్యంలో 157 మందికి రూ.2.57 కోట్ల ఆస్తులు పంపిణీ చేశారు.

శకటాల ప్రదర్శన... స్వాతంత్య దిన వేడుకల్లో ఉద్యాన, అటవీ, పశుసంవర్థక, డీఆర్‌డీఏ, ఎక్సైజ్, వ్యవసాయం, ఐబీ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖల శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ప్రశంస పత్రాలు... ప్రభుత్వ ఉద్యోగులతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు సేవ చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు నిర్మించిన బ్రాహ్మణవెల్లంల, నక్కలపల్లి, షాపెల్లి, నెవలపల్లి, దొనకల్, గుండ్లపల్లి గ్రామాలకు అవార్డులు అందజేశారు. జడ్పీ ఛైర్మన్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, భాస్కర్‌రావు, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, జేసీ నారాయణరెడ్డి, అటవీ శాఖ అధికారి శాంతకుమార్ పాల్గొన్నారు.



గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి ప్రశంసపత్రం అందుకుంటున్న ప్రముఖ రచయిత సుద్దాల అశోక్‌తేజ



కాంగ్రెస్ కార్యాలయంలో..



తెరాస కార్యాలయంలో...



వందనం సమర్పిస్తున్న డీసీసీబీ అధ్యక్షుడు పాండురంగారావు, తదితరులు



నల్గొండలో ప్రశంసపత్రం అందుకుంటున్నవెంకట్‌రెడ్డి, ఏఈ



సరోజిని, ఏఈ, ఆర్అండ్‌బీ



నాగేశ్వరరావు, ఆర్ఎస్ఐ, 12వ బెటాలియన్



సుదర్శన్‌రెడ్డి, ఆర్ఎస్ఐ, 12వ బెటాలియన్



రవి, జూనియర్ అసిస్టెంట్, విద్యాశాఖ



శ్రీనివాసులు, నాయబ్‌తహసీల్దార్, మునుగోడు



దుర్గామల్లేశ్వరి, నాయబ్‌తహసీల్దారు, కలెక్టరేట్



రఘునందన్, సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్



హఫీజ్, సీసీ టు జేసీ



వెంకన్న, గన్‌మెన్ టు కలెక్టర్



మధు, డీటీసీ, నల్గొండ



వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్, విద్యాశాఖ



వేణు, సీసీ టు డీఈవో



రేణుక, ఎస్‌వో, కేతేపల్లి



బాలాజీ, డిప్యూటీ ఈఈ, ఇరిగేషన్



సైదులు, తహసీల్దారు, గుర్రంపోడు.



కృష్ణయ్య ప్రిన్సిపల్,బాలుర జూనియర్ కళాశాల, చింతపల్లి



అరుణ్‌కుమార్, లెక్చరర్, బాలికల జూనియర్ కళాశాల, నల్గొండ



ఇస్మాయిల్, లెక్చరర్, బాలుర జూనియర్ కళాశాల, నల్గొండ